పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటాం..

ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

బాధితులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కూనంనేని

పాల్వంచ, సెప్టెంబర్ 3: వరదలకు పంటలు నష్టపోయిన రైతులను ఆదుకుంటామని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. మంగళవారం రెండో రోజు ఆయన అధికారులతో కలిసి మున్సిపాలిటీలోని లోతట్టు ప్రాంతాల్లో పర్యటించారు. స్థానిక అధికార యంత్రాంగం అంతా తక్షణమే నష్టాన్ని అంచనా వేసి నివేదిక అందజేయాలని ఆదేశించారు. సాబీర్‌పాషా, ముత్యాల విశ్వనాథం, వీసంశెట్టి పూర్ణచందర్‌రావు, అడుసుమిల్లి సాయిబాబు, ఉప్పుశెట్టి రాహుల్, గుండాల నాగరాజు, సుధాకర్, అయితా గంగాధర్, వివేక్, విజయభాస్కర్‌రెడ్డి, ఢాకూ నాయక్, ఎంపీవో నారాయణ, దేవదాస్, చంద్రశేఖర్, రాథోడ్, నందయ్య, రవీందర్, రామకృష్ణ, నాగేశ్వరరావు, శంభోశంకర్, శాంతి పాల్గొన్నారు.

వరద నివారణ చర్యలు చేపట్టాలి

వీడియో కాన్ఫరెన్స్‌లో అధికారులకు కలెక్టర్ ఆదేశం

సారపాక, సెప్టెంబరు 3: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో వరద నివారణ చర్యల్లో అన్నిశాఖల అధికారులు పా ల్గొనాలని కలెక్టర్ జితేష్ వీ పాటిల్ సూచించారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆయన మండలంలోని అన్నిశాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వరదల వల్ల నష్టపోయిన కుటుంబాలకు నష్టపరిహారం అందించి గ్రామాల్లో శానిటేషన్, ఫాగింగ్ చేయించి వరద నివారణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో తహసీల్దార్ ముజాహిద్, ఎంపీడీవో జమలారెడ్డి, ఎంపీవో సునీల్‌శర్మ, ఈజీఎస్ ఏపీవో విజయలక్ష్మి, మండల వ్యవసాయాధికారి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

సాహిత్యం భావితరాలకు ఆదర్శం: కలెక్టర్

గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న కలెక్టర్

కొత్తగూడెం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 3: సాహిత్యం భావితరాలకు ఆదర్శమని కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. మంగళవారం ఆనం దఖని ప్రభుత్వ పాఠశాలలో తెలంగాణ సాహిత్య పరిషత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కలెక్టర్ హాజరై జిల్లా సమగ్ర స్వరూపం గ్రంథాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా చరిత్రను గ్రంథస్థం చేసి భావితరాలకు అందించడం శుభ పరిణామమన్నారు. జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వరాచారి, సారస్వత పరిషత్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జర్రు చన్నయ్య, నవభారత్ వైస్ ప్రెసిడెంట్ శేఖర్‌బాబు, జిల్లా మానిటరింగ్ అధికారి సిద్దాంతపు ప్రభాకరాచార్యులు పాల్గొన్నారు.

రోజుకు రెండు లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి

కొత్తగూడెం సింగరేణి, సెప్టెంబర్ 3: ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్య సాధనలో భాగంగా ఈ నెలలో రోజుకు కనీసం రెండు లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, అదే పరిమాణంలో బొగ్గు రవాణా జరపాలని సింగరేణి సీ ఎండీ బలరాం అన్నారు. మంగళవారం హైదరాబాద్ సింగరేణి భవనంలో ఆయన సంస్థ డైరెక్టర్లు, అన్ని ఏరియాల జీఎంలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నెలవారి ఉత్పత్తి సమీక్ష నిర్వహించారు. ప్రతి ఏరియా ఉత్పత్తి వివరాలపై గనుల వారీగా సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ.. ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించుకున్న 72 మిలియన్ టన్నుల ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించుకోవడానికి ప్రణాళికా బద్ధంగా పనిచేయాలన్నారు. డైరెక్టర్లు సత్యనారాయణరావు, ఎన్‌వీకే శ్రీనివాస్, వెంకటేశ్వర్‌రెడ్డి, జీఎంలు ఎస్‌డీఎం సుభాని, జక్కం రమేష్, రవిప్రసాద్ పాల్గొన్నారు.

సీతారామ ప్రాజెక్టు కాల్వకు గండి

పంట చేలల్లోకి వృథాగా పోతున్న నీరు

గండిని పూడ్చాలని కోరుతున్న రైతులు

మద్దుకూరు శివారులో సీతారామ కాల్వకు గండిపడి వృథాగా పోతున్న నీరు

చంద్రుగొండ, సెప్టెంబర్ 3: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం మద్దుకూరు శివారులో నిర్మాణంలో ఉన్న సీతారామ ప్రాజెక్టు కాల్వకు మంగళవారం గండిపడింది. దీంతో మూడు రోజులుగా వరుసగా కురుస్తున్న వర్షాలతో కాల్వలో నిలిచిన నీరంతా వృథాగా వెళ్తున్నది. దిగువనున్న పంటల పొలాలు, చేల మీదుగా వరద వెళ్తుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కొన్నిచోట్ల వరి పొలాలు, పత్తి చేల్లో నీరంతా నిలిచిందని, మళ్లీ వర్షం వస్తే పంటలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని రైతులు దిగులు చెందుతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి కాల్వకు పడిన గండిని పూడ్చాలని రైతులు, గ్రామస్తులు కోరుతున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

CHANGE OF NAME

I, **SHAIK AZEEZ**, S/o, **BASUMIYA** (Old Name) R/o. HIG 15, ROAD NO.1, 1ST PHASE, KPHB COLONY, KUKATPALLY, CYBERABAD, MEDCHAL - 500072. T.S. Hereby Change my Name as **SHAIK AZEEZ**, S/o. **SHAIK MADAR SAHEB** (New Name) for all purpose.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఐటీడీఏలో కంట్రోల్ రూం ఏర్పాటు

బూర్గంపహాడ్ (భద్రాచలం), సెప్టెంబరు 3: భద్రాచలంలో వరదలు పెరుగుతున్న దృష్ట్యా ముంపునకు గురయ్యే ప్రాంతాల్లో ప్రజాసమస్యలు తెలిపేందుకు ఐటీడీఏ కార్యాలయంలో కంట్రోల్ రూంను ఏర్పాటు చేసినట్లు ఐటీడీఏ పీవో బీ రాహుల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజన గ్రామాల్లో వరదముంపునకు గురయ్యే ప్రజలు ఐటీడీఏలోని కంట్రోల్‌రూంకు ఫోన్ చేసి సమస్య తెలియచేయాలని సూచించారు. భద్రాద్రి కొత్తగూడెంలో 9392919743, ఐటీడీఏ కార్యాలయంలో 7995268352, సబ్‌కలెక్టర్ కార్యాలయం 08743-232444, వరదల కంట్రోల్‌రూం 7981219425లను సంప్రదించాలని ఆయన కోరారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

రైతులకు పంట నష్టపరిహారం చెల్లించాలి

అశ్వాపురం: పంట పాలాలను పరిశీలిస్తున్న బీఆర్ఎస్ నాయకులు, సారపాకలో ఏవో శంకర్, కొత్తగూడెం అర్బన్: కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న ఎన్డీ నాయకులు

అశ్వాపురం, సెప్టెంబరు 3: మండలవ్యాప్తంగా భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం వెంటనే నష్ట పరిహారం చెల్లించాలని బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి ఆధ్వర్యంలో నష్టపోయిన రైతుల పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎకరానికి రూ.25వేలు చొప్పున పరిహారం ఇవ్వాలన్నారు. వరద నీరు ఇళ్లలోకి వచ్చి నష్టపోయిన ప్రతి కుటుంబానికి రూ.20వేలు నష్టపరిహారం ఇవ్వాలని, పూర్తిగా దెబ్బతిన్న ఇండ్లకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్, ప్రధాన కార్యదర్శి మొండికుంట మర్రి మల్లారెడ్డి, నాయకులు వెన్నా అశోక్‌కుమార్, రైతులు పాటి మన్మథరెడ్డి, రామగిరి భాస్కర్, శ్యామల యాదగిరిరెడ్డి, పగడాల వెంకటరెడ్డి, వెంగల భిక్షంరెడ్డి, కల్లెం సత్తిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు మేడవరపు సుధీర్‌రెడ్డి, శివారపు డాక్టర్ బాబు, ఎండిజావీద్, నగునూరి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీరాంపురంలో పంట పాలాల పరిశీలన

సారపాక, సెప్టెంబరు 3: మండలంలోని సారపాక పంచాయతీ శ్రీరాంపురం, నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామాల్లో ఇటీవల కురిసిన వర్షాలకు వరి, పత్తి పంటలు నష్టపోయిన రైతుల పొలాలను మండల వ్యవసాయాధికారి శంకర్ మంగళవారం పరిశీలించి పంట నష్టం అంచనా వేశారు. కార్యక్రమంలో ఏఈవో శృతి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

బాధితులను ఆదుకోవాలి

కొత్తగూడెం అర్బన్, సెప్టెంబర్ 3: కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు నష్టపోయిన రైతులను, బాధితులను తక్షణమే ఆదుకోవాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు కోరారు. కొత్తగూడెంలోని తెలంగాణ మోడల్ స్కూల్‌కు వచ్చిన కలెక్టర్‌కు తుఫాన్ బాధితులను ఆదుకోవాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. గౌని నాగేశ్వరరావు, తుపాకుల నాగేశ్వరరావు, ఇర్పా రాజేష్, ఆరెంపుల రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

ముంపు ప్రాంతాల్లో ఎమ్మెల్యే పర్యటన

పాల్వంచ రూరల్, సెప్టెంబర్ 3: మండలంలో ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న ప్రాంతాల్లో ఎమ్మెల్యే కూనంనేని మంగళవారం పర్యటించారు. సోములగూడెం, నాగారంలో కోట్టుకుపోయిన వరి పంటను పరిశీలించిన ఎమ్మెల్యేకు ఏవో శంభో శంకర్ నష్టం వివరాలను వివరించారు. నివేదికలు సిద్ధం చేసి పంపాలని అధికారులను ఆదేశించారు. సాబిర్‌పాష, వివేక్, విజయభాస్కర్ రెడ్డి, రామకృష్ణ, నందయ్య, నాగేశ్వరావు పాల్గొన్నారు.

జాఫర్‌కు ఆర్థిక సాయం

మణుగూరు టౌన్, సెప్టెంబర్ 3: ఆదివారం సంభవించిన వరద కారణంగా కూనవరంలో నివాసం ఉంటున్న ఎస్‌కే జాఫర్ ఆటో వరదల కారణంగా కొట్టుకుపోయి మరమ్మతులకు గురైంది. మంగళవారం సర్పంచ్ ఏనిక ప్రసాద్, వల్లభనేని రమణ ద్వారా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆటో మరమ్మతుల నిమిత్తం రూ. 3వేలు మణుగూరులోని బీఆర్ఎస్ కార్యాలయంలో అందజేశారు. కార్యక్రమంలో నాయకులు అడపా అప్పారావు, కుర్రి నాగేశ్వరరావు, వట్టం రాంబాబు, తాళ్లపల్లి యాదగిరిగౌడ్ పాల్గొన్నారు.

ఓపెన్ యూనివర్సిటీలో యూజీ గడువు పొడిగింపు

లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 3: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ యూజీ గడువును ఈ నెల 30వ తేదీ వరకు పొడిగించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ చిన్నప్పయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కాలేజీలోని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ సెంటర్‌లో 2024-25 విద్యా సంవత్సరానికి యూజీ అడ్మిషన్ల తేదీని పొడిగించారని, గడువులోపు మొదటి, ద్వితీయ, తృతీయ సంవత్సర విద్యార్థులు అడ్మిషన్లు పొందాలని కోరారు.

వరద బాధితులకు ఉద్యోగుల ఒకరోజు మూలవేతనం

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 3: ఇటీవల కురిసిన భారీ వర్షాలు, తుఫాన్ కారణంగా నష్టపోయిన బాధితులకు తమవంతు సాయంగా తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ముందుకొచ్చింది. ఒకరోజు బేసిక్ పేను సీఎం సహాయనిధికి విరాళంగా ఇస్తున్నట్లు ప్రకటించారు. ఉద్యోగుల జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, ఏలూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రామాలయ నిర్మాణానికి రూ.6.16లక్షలు విరాళం

అశ్వాపురం, సెప్టెంబరు 3: మండలంతలోని మొండికుంట గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఆంజనేయస్వామి, వినాయకుడు, శివాలయం, నవగ్రహాల మండపంతో కూడిన శ్రీసీతారామచంద్రస్వామి ఆలయ నిర్మాణానికి జన్మనిచ్చిన గ్రామంపై మమకారంతో గ్రామ ఆడబిడ్డ ముద్దం చంద్రకళ, ముద్దం లచ్చిరెడ్డి రూ.6.16లక్షలు ఆలయ నిర్మాణ కమిటీకి మంగళవారం విరాళం అందజేశారు. ఆలయ నిర్మాణానికి విరాళం ఇచ్చిన దాతలను ఆలయనిర్మాణ కమిటీ తరపున సత్కరించి అభినందనలు తెలిపారు.

పలువురిపై కేసు నమోదు

అశ్వారావుపేట, సెప్టెంబర్ 3ః: పోడు వ్యవహారంలో పోలీసులు పలువురిపై కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని లంకాలపల్లి అటవీ ప్రాంతంలో పోడు వివాదం నడుస్తున్నది. ఈ దశలో వాగోడ్డుగూడెం గ్రామానికి చెందిన కొందరు గిరిజనులు నాగళ్ళతో దుక్కి దున్నుతున్నారు. సమాచారం తెలుసుకున్న బీట్ ఆఫీసర్ మాల్సూర్ గిరిజనులను అడ్డుకోబోగా దూర్భాషలాడారు. బీట్ ఆఫీసర్ ఫిర్యాదు మేరకు 10 మందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శివరామకృష్ణ తెలిపారు.

ఏరియా కమిటీ సభ్యుడి లొంగుబాటు

వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ రోహిత్ రాజు

కొత్తగూడెం క్రైం, సెప్టెంబర్ 3: మావోయిస్టు పార్టీ ఏరియా కమిటీ సభ్యుడు జిల్లా పోలీస్ అధికారులు, సీఆర్‌పీఎఫ్ 141బెటాలియన్ అధికారుల ఎదుట లొంగిపోయాడు. ఇందుకు సంబంధించిన వివరాలను ఎస్పీ బిరుదరాజు రోహిత్ రాజు మంగళవారం వెల్లడించారు. చర్ల మండలం కొరకటపాడు గ్రామానికి చెందిన మడకం అయితాల్ అలియాస్ అయిత అదే మండలం సీపీఐ మావోయిస్టు పార్టీ ఏరియా కమిటీ సభ్యుడిగా పని చేస్తున్నాడు. అయితాల్ 2017లో మిలీషియా సభ్యుడిగా చేరి, ఆ దళం కమాండర్ సోడి జోగయ్యతో కలిసి 2020 వరకు చేనిచేశాడు. జోగయ్య మరణానంతరం అయితాల్ దళ సభ్యుడిగా పదోన్నతి పొంది చర్ల ప్లాటూన్‌లో పని చేశాడు. 2021లో ఏరియా కమిటీ సభ్యుడిగా పదోన్నతి పొంది ప్రస్తుతం చర్ల ప్లాటున్‌లో కీలక పాత్ర పోషిస్తున్నాడు. అయితాల్‌పై రూ.4 లక్షల రివార్డు ఉన్నట్లు వెల్లడించారు. అయితాల్ స్వేచ్ఛాయుత జీవితాన్ని గడిపేందుకు జనజీవనంలోకి వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ(ఆపరేషన్స్) పరితోష్ పంకజ్, భద్రాచలం ఏఎస్పీ అంకిత్ కుమార్ సంక్వార్, సీఆర్‌పీఎఫ్ 141 బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ కే.ఎం. రేవతి అర్జునన్, దుమ్ముగూడెం సీఐ బొడ్డు అశోక్ కుమార్, ఎస్సై వెంకటప్పయ్య పాల్గొన్నారు.

లొంగిపోయిన సభ్యులకు రివార్డు అందజేత

లొంగిపోయిన మావోయిస్టు పార్టీ సభ్యులు, మిలీషియా సభ్యులకు ఎస్పీ బిరుదరాజు రోహిత్ రాజు మంగళవారం తన కార్యాలయంలో రివార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లొంగిపోయిన వారికి ప్రభుత్వం తరుపున అందవలసిన అన్ని రకాల ప్రతిఫలాలను అందించి, వారు మెరుగైన జీవితాన్ని గడిపే విధంగా పోలీస్ శాఖ కృషి చేస్తుందన్నారు

పంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధం చేసుకోవాలి

కలెక్టర్ జితేష్ వీ పాటిల్

మాట్లాడుతున్న కలెక్టర్ జితేశ్ వీ పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 3 (నమస్తే తెలంగాణ): త్వరలో జరుగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి జిల్లా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశించారు. మంగళవారం ఐడీవోసీ కార్యాలయంలో ఎంపీడీవోలు, తహసీల్దార్లతో పలు అంశాలపై కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, సిబ్బందికి విధుల కేటాయింపు లాంటి పనులను వేగవంతం చేయాలిన సూచించారు. భారీ వర్షాలకు జిల్లాలో దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేపట్టాలన్నారు. భారీగా వరదలు వచ్చిన నేపథ్యంలో అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున పంచాయతీ అధికారులు, సిబ్బందికి వెంటనే రంగంలోకి దిగి శానిటేషన్ పనులను ముమ్మరం చేయాలన్నారు. పునరావాస కేంద్రాల్లో అని ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, డీఆర్‌డీవో విద్యాచందన, సీపీవో శ్రీనివాసరావు, విద్యుత్ శాఖ ఎస్ఈ మహేందర్, వ్యవసాయశాఖ అధికారి బాబూరావు, మున్సిపల్ కమిషనర్ డాకు సింగ్ పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక

కొత్తగూడెం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 3: జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసినట్లు డీఈవో వెంకటేశ్వరాచారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024 సంవత్సరానికి 23 మంది ఉపాధ్యాయులను ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. సెప్టెంబర్ 5వ తేదీన కలెక్టరేట్‌లో నిర్వహించే ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో వీరిని సత్కరించనున్నట్లు ఆయన తెలిపారు.

అర్హులైన ఉద్యోగులకు క్వార్టర్ల కేటాయింపు

ఇల్లెందు రూరల్, సెప్టెంబర్ 3: అర్హులైన ఉద్యోగులకు క్వార్టర్లను కేటాయించినట్లు ఎస్‌వోటూ జీఎం బొల్లం వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం జీఎం కార్యాలయంలో ఉద్యోగులకు బీ టైపు, సీ టై, ఎస్టీ టైపు క్వార్టర్ కౌన్సెలింగ్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. అలాట్‌మెంట్ కమిటీ పారదర్శకంగా క్వార్టర్లను కేటాయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ జీవీ మోహన్ రావు, జూనియర్ అసిస్టెంట్ జి. వీరన్న పాల్గొన్నారు.

గణేష్ కమిటీలు నిబంధనలు పాటించాలి: డీఎస్పీ

ఇల్లెందు రూరల్, సెప్టెంబర్ 3: గణేష్ మండపాలను ఏర్పాటు చేసే కమిటీలు నిబంధనలు పాటించాలని ఇల్లెందు డీఎస్పీ చంద్రభాను అన్నారు. మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలని, నిర్వాహకులు పూర్తి వివరాలను నమోదు చేసుకుని రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. పోలీసులు ఆన్‌లైన్ ద్వారా అనుమతులు జారీ చేస్తారన్నారు. మండపాల కమిటీ వివరాలు, బాధ్యత వహించే వివరాలు, ఫోన్ నెంబర్లతో కూడిన ప్లెక్సీలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను ఉపయోగించుకోవాలన్నారు. అనుమానాస్పదంగా బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు, వస్తువులు, వ్యక్తులు కనిపించినట్లయితే తక్షణమే డయల్ 100 గానీ, స్థానిక పోలీసులకు సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో సీఐ బత్తుల సత్యనారాయణ, ఎస్సై నాగుల్‌మీరా ఖాన్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలి

రేగా కాంతారావు

మణుగూరు టౌన్/సారపాక/బూర్గంపహాడ్(భద్రాచలం)/చంద్రుగొండ/టేకులపల్లి/చుంచుపల్లి/ఇల్లెందు రూరల్, సెప్టెంబర్ 3: మాజీ మంత్రులు హరీశ్‌రావు, జగదీష్‌రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, పువ్వాడ అజయ్, మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావుపై కాంగ్రెస్ దుండగులు దాడిని చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు, భద్రాచలం బీఆర్ఎస్ నాయకుడు ఆకోజు సునీల్‌కుమార్, చంద్రుగొండ మాజీ జడ్పీటీసీ కొణకండ్ల వెంకటరెడ్డి, టేకులపల్లి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొమ్మెర్ల వరప్రసాద్‌గౌడ్, చుంచుపల్లి నాయకులు మూడ్ జయరాం నాయక్, టీబీజీకేఎస్ నేత కూసన వీరభద్రం, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దిండిగాల రాజేందర్ మంగళవారం వేర్వేరు ప్రకటన డిమాండ్ చేశారు. వరద బాధితులకు ధైర్యం చెప్పేందుకు వచ్చిన నాయకులపై దాడి చేయడం పిరికిపందల చర్య అని ముగ్గురు మంత్రులు చేతగాని తనంగానే ఈ దాడి జరిగిందన్నారు. ఇటువంటి చర్యలను మేధావులు విద్యార్థులు ప్రజలు ఖండించాలని కోరారు.

పెరుగుతున్న గోదావరి నీటిమట్టం

బూర్గంపహాడ్ (భద్రాచలం), సెప్టెంబర్ 3 : ఎగువ నుంచి వస్తున్న వరదతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం వద్ద గోదావరి నీటి ప్రవాహం క్రమక్రమంగా పెరుగుతున్నది. మంగళవారం సాయంత్రం 6 గంటలకు 39 అడుగులకు నీటిమట్టం చేరింది. రాత్రి 10 గంటలకు 41 అడుగులకు చేరింది. అర్ధరాత్రి 43 అడుగుల మేర నీటి మట్టం చేరుకుంటుందని అధికారులు చెబుతుండగా.. అదే జరిగితే మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేసే అవకాశం ఉంది. వరద ఉధృతి పెరుతుండడంతో కలెక్టర్ జితేశ్ వి పాటిల్ సంబంధిత శాఖల అధికారులను అప్రమత్తం చేశారు. లోతట్టు ప్రాంత ప్రజలకు సూచనలు చేయడంతోపాటు కంట్రోల్ రూం సైతం ఏర్పాటు చేశారు.

వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో ఇల్లెందు యువతుల ప్రతిభ

విజేతలతో కావేటి రమేష్

ఇల్లెందు రూరల్, సెప్టెంబర్ 3: రాష్ట్ర స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో ఇల్లెందు యువతులు ప్రతిభ చాటారు. మంగళవారం దుర్గా గోల్డెన్ కోచ్, వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి కావేటి రమేష్ విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. భువనగిరి యాదాద్రి జిల్లా జరిగిన పదో రాష్ట్రస్థాయి పోటీల్లో 200 మంది క్రీడాకారులు పాల్గొన్నారన్నారు. 49కేజీల విభాగంలో భట్టు శ్వేత బంగారు పతకం, 87కేజీల విభాగంలో కంబాల అక్షిత (సిల్వర్), 55కేజీల విభాగంలో సాయి శ్రీజ పాసి(బ్రౌన్), 4 కేజీల విభాగంలో పూజిత, 40 కేజీల విభాగంలో సీహెచ్. గంగాభవాని నాలుగో స్థానంలో నిలిచి ఇల్లెందు కీర్తి ప్రతిష్ఠలు చాటారన్నారు. మహిళా శిక్షకురాలు చీమల సుజాత, గోసిక శ్రీనివాస్, కావేటి భార్గవ్, కావేటి నవీన్, సందీప్ పాసి, రాజ్‌కుమార్, దయాకర్, రాము, బజరంగ్ సాహు పాల్గొన్నారు.

రేపు మరో తుఫాన్.. ఆందోళనలో రైతులు

అశ్వారావుపేట, సెప్టెంబర్ 3: బంగాళాఖాతంలో గురువారం మరో అల్పపీడనం ఏర్పడనున్నదని కేంద్ర వాతావరణ శాఖాధికారులు ప్రకటించడంతో ప్రజలు, రైతులు ఆందోళనకు గురవుతున్నారు. కొద్ది రోజులుగా కురుస్తున్న అధిక వర్షాలతో ఇబ్బందులు పడుతున్న రైతులు, ప్రజలు మరో తుఫాన్ అని వినగానే ఆవేదన చెందుతున్నారు. ఇటీవల కురిసిన వర్షాల నుంచి ఇంకా తేరుకోక ముందే మరో తుఫాన్ వస్తుందన్న ప్రకటనతో ఆందోళన వెలిబుచ్చుతున్నారు.

చింతలచెరువు గండి పడకుండా చర్యలు

సారపాక, సెప్టెంబరు 3: మండలంలోని సంజీవరెడ్డిపాలెం సమీపంలోని చింతలచెరువు ఇటీవల కురిసిన వర్షాలకు పూర్తిస్థాయిలో నిండి గండి పడేందుకు సిద్ధంగా ఉంది. సమాచారం అందుకున్న తహసీల్దార్ ముజాహిద్ సోమవారం సిబ్బంది, రైతులతో కలిసి అక్కడికెళ్లి పరిస్థితిని పరిశీలించారు. మంగళవారం ఆర్ఐలు నర్సింహారావు, ముత్తయ్య, సిబ్బందితో తహసీల్దార్ ముజాహిద్ వెళ్లి చెరువు సమీపంలో టిప్పర్లతో మట్టి పోయించి జేసీబీలతో చదును చేయించి గండిపడకుండా చర్యలు చేపట్టారు.

రింగ్‌బండ్ పనులను వేగవంతం చేయండి

అశ్వారావుపేట, సెప్టెంబర్ 3: మండలంలోని పెదవాగు ప్రాజెక్టు రింగ్‌బండ్ పనులను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఎమ్మెల్యే పెదవాగు ప్రాజెక్టును సందర్శించారు. రింగ్‌బండ పనులను పరిశీలించి వర్షాలు తగ్గినందున వెంటనే మరమ్మతు పనులు పూర్తి చేసి రైతులకు నీరందించాలని సూచించారు.

గ్రామాల్లో వైద్యశిబిరాలు

దుమ్ముగూడెం, సెప్టెంబరు 3: మండలంలోని నర్సాపురం పీహెచ్‌సీ పరిధి రామారావుపేట, నందులచెలక గ్రామాల్లో మంగళవారం వైద్యశిబిరాలు నిర్వహించారు. ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలతో కలిసి వైద్యాధికారి సుభాష్ ఇం టింటికెళ్లి జ్వరాల తీవ్రతను తెలుసుకున్నారు. అనంతరం ప్రజలకు వైద్యపరీక్షలు చేసి మందులు అందజేశారు. సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

వాల్ పోస్టర్ ఆవిష్కరణ

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 3: శ్రీ విజయవిఘ్నేశ్వర స్వామి దేవస్థానంలో ఈ నెల